

పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ : ఎస్పీ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో పదవ తరగతి పరీక్షల కేంద్రాల దగ్గర 144 సెక్షన్ విధిస్తున్నట్లు జిల్లా ఎస్పీ కే నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు. 03.04.2023 నుండి 13.04.2023 వరకు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 జిల్లాలోని 59 పరీక్షా కేంద్రాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఉంటుందని తెలిపారు., పరీక్షలు జరిగే రోజున భద్రతా చర్యల నిమిత్తము కొన్ని ముఖ్యమైన సూచనలు తప్పనిసరిగా అమలు చేయబడునాని ఆదేశించారు, కావున ప్రజలు విద్యార్థులు పోలీసులకు సహకరించగలరు. పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ విధించబడును, ఇద్దరూ అంతకంటే ఎక్కువ మంది గుమి కూడా రాదు. పరీక్షా కేంద్రాల దగ్గర అన్ని జిరాక్స్ సెంటర్స్, మూసి వేయబడును. విద్యార్థులు మాత్రమే పరీక్ష కేంద్రం హాలు లోకి ప్రవేశము కలదు. గేటు మూసివేసిన తర్వాత లోపలికి అనుమతించరాదన్నారు. పరీక్షా కేంద్రంలో ఏమైనా అవాంఛనీయ సంఘటన జరిగినప్పుడు డయాల్ 100 గాని లేక సంబంధిత పోలీసులకు గాని ఫిర్యాదు చేయగలరు.



పీఆర్సీ కోసం పోరు

- సమ్మె బాటలో విద్యుత్ కార్మికులు
- గడువు ముగిసినా.. అమలుకు నోచుకోని పీఆర్సీ
- పనిచేసే వారికి వేతనాలు తక్కువ
- కుర్చిమీద కూర్చునే వారికి లక్షల్లో జీతాలు
- ఈనెల 17 నుంచి సమ్మె బాటలో విద్యుత్ కార్మికులు

వ్యవసాయం,పారిశ్రామికం, గృహ వినియోగం రంగం ఏదైనా విద్యుత్ లేనిదే పూచిక పుల్లయినా... ముందుకు కదలదు. ముఖ్యంగా కిందిస్థాయి సిబ్బంది ఆర్టిజన్ కార్మికులు లేనిదే జిల్లాకు వెలుతురు లేదు. ఇంత క్రియాశీలకంగా పనిచేస్తున్న వీరికి తెలంగాణ ప్రభుత్వం ఎపీఎస్ఈబీ వర్తింప చేయడం లేదు. క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు వేతనాల అమలులో వివక్ష చూపుతూ...కుర్చికే పరిమతమైన విద్యుత్ అధికారులకు జీతాలు లక్షల్లో తీసుకుంటున్నారు. నాలుగేళ్లకోసారి పీఆర్సీ ఇవాల్సి ఉంది. ఈనెల 22తో పీఆర్సీ గడువు ముగిసినా... ప్రభుత్వంలో చలనం లేదు.దీంతో విద్యుత్ కార్మికులు పీఆర్సీ అమలు కోసం ఈనెల17 నుంచి విద్యుత్ కార్మికులు సమ్మె బాట పట్టనున్న సందర్బంగా నవతెలంగాణ ప్రత్యేక కథనం.



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

విద్యుత్ కార్మికులు లేనిదే జిల్లాలో వెలుగులు లేవు. ముఖ్యంగా 1999 నుంచి 2004 మద్యకాలంలో చేరిన విద్యుత్ కార్మికులకు ఈపిఎఫ్ నుంచి వర్తింప చేయాలని కోరుతున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 2500 మంది ఆర్టిజన్ కార్మికులున్నారు. వీరిని కన్వర్షన్ చేయాలని వీరు అనేక ఉద్యమాలు చేపట్టారు.పర్సనల్ పే బేసిక్‌పేలో కలపాలని వీరు ఉద్యమాలు చేశారు. ప్రభుత్వంతో అనేక సార్లు చర్చించారు. ప్రభుత్వం నుంచి కార్పోరేషన్ నుంచి సరైన స్పందన లేకపోవడంతో మరోసారి వీరు సమ్మె చేసేందుకు సిద్ధమౌతున్నారు. ముఖ్యంగా నాలుగేళ్లకు ఒకసారి పీఆర్సీ ఇవ్వాల్సింది. ఈనెల 22తోనే గడువు ముగిసినా... అధికారుల నుంచి చర్యలకు లేవు. పై స్థాయి ఉద్యోగుల మాదిరిగా కింది స్థాయి ఉద్యోగులకు వేతనాలు ఇవ్వడంలో ప్రభుత్వం వివక్ష చూపుతోందని కార్మిక సంఘాల నాయకులు మండిపడ్డారు.





ఆర్టిజన్ కార్మికుల అవస్థలు

ఉమ్మడి జిల్లాలో 2500 మంది ఆర్టిజన్ కార్మికులు, మరో 1500 మంది లైన్‌మెన్‌లు పనిచేస్తున్నారు.ముఖ్యంగా క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే ఆర్టిజన్ కార్మికుల పట్ల ప్రభుత్వం వివక్ష కొనసాగుతోంది. క్షేత్ర స్థాయిలో ఆర్టిన్ ఉద్యోగులే పనులు నిర్వహిస్తున్నారు. బ్రేక్‌డౌన్ అయినా... కనెక్షన్ తెగిపోయినా... స్థంబాలు ఎక్కాలన్నా... ఆర్టిజన్ కార్మికులే చేయాల్సి ఉంది. లైన్‌మెన్‌లు, చేయాల్సిన పనులు సైతం వీరే చేస్తున్నారు. విద్యుత్ రంగంలో చేయాల్సిన పనులన్నీ చేయించుకుంటూ... వేతనాలలో మాత్రం కోతలు పెడుతున్నారు. కంపెనీలలో పనిచేసే కార్మికుల మాదిరిగా రాత్రంబవుళ్లుసబ్‌స్టేషన్‌లో విద్యుత్ సరఫరాను కంటికి రెప్పలా కాపాడాల్సింది. ముఖ్యంగా గాలి, వర్షాలు వచ్చినా విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతోంది. వివిధ రంగాల నుంచి పోన్‌లు వస్తాయి. రాత్రి పగలు ఒత్తడి ఉండేది ఆర్టిజన్ కార్మికులకే. ముఖ్యంగా బకాయి బిల్లులు వసూలు చేయడంలోనూ... వీరే ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. అనేక సార్లు ప్రమాదాలకు సైతం గురౌతారు.

ఆర్టిజన్ కార్మికులకు మూల వేతనం పెంచాలి

వ్యవసాయం, పారిశ్రామిక రంగాలకు వెలతురు ఇచ్చే విద్యుత్ కార్మికులకు వెంటనే పీఆర్సీ అమలు చేయాలి. ముఖ్యంగా ఆర్టిజన్ కార్మికులకు ఒత్తడి పెరిగిపోతుంది. లైన్‌మెన్ చేసే పనులు సైతం ఆర్టిజన్ కార్మికులే చేయాల్సి వస్తోంది. అందుకే పనికి దగ్గ వేతనం ఇవ్వాలి. లేకపోతే ఆందోళనకు పూనుకుంటాం.

విద్యుత్ కార్మికులకు పీఆర్సీ వర్తింప చేయాలి



గడువు ముగిసినా పీఆర్సీ అమలు చేయడంలో ప్రభుత్వం తాత్సారం చేయడం సరికాదు. ముఖ్యంగా క్షేత్ర స్థాయి సిబ్బంది విషయంలో వివక్ష చూపుతున్నారు. ఎసీ గదులలో ఉండే వారికి లక్షలు ఇస్తూ... కార్మికులకు మాత్రం అరకొర వేతనాలు ఇస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పీఆర్సీతో పాటు జీపిఎఫ్ వర్తింప చేయాలి. లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతాం.

నల్లవెల్లి కురుమూర్తి,
సీఐటీయూ
జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్



అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

నవ తెలంగాణ- బాలానగర్

బాలానగర్ గ్రామ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామ నవమి సందర్భంగా గ్రామ పెద్దలు,యువకులు,మహిళలు భారీ సంఖ్యలో శ్రీ సీతారామ కళ్యాణంలో పాల్గొన్నారు.అనంతరం గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులకు గుడిలో మిగిలి ఉన్న నిర్మాణ పనుల కోసం తన వంతు సహాయముతో రూ. 1,11 వేల ఆర్థిక సహాయం సర్పంచ్ భర్త తిరుపతి చేశారు.ఈ కార్యక్రమంలో బాలానగర్ గ్రామ సర్పంచ్ శ్రీమతి విజయలక్ష్మి తిరుపతి ,గ్రామ పెద్దలు భానుర్ బిక్షపతి , వేంకటేశ్వర రెడ్డి గుడిసెల యాదయ్య ,శ్రీనివాస్ రావు ,విష్ణుమూర్తి ఆచారి ,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ ,గణేష్ గౌడ్ ,దత్తాత్రేయ ,భాస్కర్ గౌడ్ ,యాదయ్య,శ్రీకాంత్,బొట్టు వెంకటన్న ,నరేందర్ రెడ్డి,మాగ్బుల్,శ్రీశైలం,పుల్లమరాజు చక్రధర్ పలువురు గ్రామ పెద్దలు,యువకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీసత్యనారాయణ కాలనీ అధ్యక్షుడిగా ప్రభాకర్



జడ్చర్ల : జడ్చర్ల పట్టణం లోని కల్వకుర్తి రోడ్డులో ఉన్న కాలనీకి గురువారం ఆ కాలనీ వాసులు సమావేశం ఏర్పాటు చేసుకోని తమ కాలనికి శ్రీ సత్యనారాయణ స్వామి కాలనీ గా నామకరణం చేసి అధ్యక్షుడిగా ప్రభాకర్ ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతు కాలనీ సమస్య లపై స్పందించేందుకు కమిటీ ఏర్పాటు చేసుకున్నామన్నారు. అధ్యక్షుడుగా ప్రభాకర్ , ప్రధాన కార్యదర్శి గా రాజేందర్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతు తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ కాలనీ అభివృద్ధికి పాటుపడతామన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు, లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు శ్రీకాంత్,కోశాధికారి నవ్యనాయక్,ప్రచార కార్యదర్శి బాలుగౌడ్, సాంస్కృతిక కార్యదర్శి రాజు, కాలనీ వాసులు, మోహన్‌రెడ్డి, కృష్ణనాయక్, యాదయ్య నరేందర్,వెంకటరెడ్డి, హరిప్రసాద్. నాగరాజు గౌడ్,గిరి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

నవ తెలంగాణ- ఊట్కూర్

ఊట్కూర్ మండలంలోని త్రిప్రాస్ పల్లి గ్రామానికి చెందిన నరసింహ మక్తల్ కు వెళ్లి తిరిగి వస్తుండగా గురువారం రాత్రి ఊట్కూర్ మండల కేంద్రంలో బస్సు దిగాడు. కొంత దూరం నడుస్తుండగా కింద పడడంతో తనకు గాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. ఊట్కూర్ పోలీస్ స్టేషన్ పరిశీలించి మక్తల్ వెళుతున్న మక్తల్ సిఐ సీతయ్య, సర్పంచు సూర్యప్రకాశ్ రెడ్డి గమనించి వాహనాలను ఆపారు. వారు 108 వాహనానికి సమాచారం అందించి నారాయణపేట ఆసుపత్రికి చికిత్సల నిమిత్తం తరలించి మానవత్వాన్ని చాటారు. గాయపడిన వ్యక్తిని తరలించడంలో సీఐ సర్పంచు ప్రత్యేకత చొరవ తీసుకొని ఆస్పత్రికి తరలించడంతో స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ మహేష్ తదితరులు ఉన్నారు.

- శ్రీరాముని కృపతో మరింత అభివృద్ధి చెందాలి
- ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలి
- మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డా. వి శ్రీనివాస్ గౌడ్ కోరారు. శ్రీరామ నవమి సందర్భంగా పట్టణంలోని వివిధ దేవాలయాల్లో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణోత్సవాలకు మంత్రి హాజరయ్యారు. అంతకు ముందు ఆయన నివాసం నుంచి శ్రీనివాస కాలనీలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన శ్రీరామ నవమి ఉత్సవాల కోసం మంత్రి సతీసమేతంగా పట్టు వస్త్రాలను సమర్పించారు. మొదట పట్టణంలోని టీచర్స్ కాలనీలోని రామాలయంలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని భగీరథ కాలనీలోని ఆంజనేయ స్వామి దేవాలయం, ధనలక్ష్మి కాలనీలోని ఆంజనేయ స్వామి దేవాలయం, పంచముఖి హనుమాన్ కాలనీలోని పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం, టీడీ గుట్ట తిరుమలనాథ దేవాలయం, కోస్గి రోడ్ రామాంజనేయ స్వామి ఆలయం, హనుమాన్ పురలోని పవనపుత్ర వీరాంజనేయ స్వామి దేవాలయం, శివశక్తి నగర్ శివాలయం, రాంమందిర్ చౌరస్తా వద్ద ఉన్న శ్రీ చంద్రగురుస్వామి రామ మందిరం, రామకోటి స్తూపాలయం తదితర దేవాలయాల్లో జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో మంత్రి పాల్గొని శ్రీసీతారాముల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పలు చోట్ల భక్తులను ఉద్దేశించి మాట్లాడారు...తెలంగాణకు ముందు దేవాలయాల అభివృద్ధి పట్ల గత ప్రభుత్వాలు ఏ మాత్రం పట్టింపు లేనట్లుగా వ్యవహరించాయన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత భద్రాద్రి, యాదాద్రి, వేములవాడ దేవాలయాలను ఎంతో అభివృద్ధి చేశామన్నారు. మన్యంకొండ ఆలయాన్ని సైతం ఊహించని విధంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. సుమారు రూ. 100 కోట్లతో మన్యంకొండలో అభివృద్ధి పనులు ప్రారంభించామన్నారు. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా మన్యంకొండ వద్ద రోప్ వే నిర్మిస్తున్నామని మంత్రి వెల్లడించారు. భక్తుల సౌకర్యార్థం సకల సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. వివిధ దేవాలయాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులను మంత్రి ఆదేశించారు. ఒకప్పుడు మహబూబ్ నగర్ అంటే కనీసం తాగునీరు కూడా దొరకొని పరిస్థితులే గుర్తుకువస్తాయన్నారు. ఇప్పుడు మనజిల్లా కేంద్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు.ఇప్పుడిప్పుడే పెద్ద పరిశ్రమలు వస్తున్నాయని, రాబోయే రోజుల్లో సుమారు లక్ష ఉద్యోగాలు అందించే స్థాయికి మహబూబ్ నగర్ చేరుకుంటుందని తెలిపారు. హైదరాబాద్ కు సమాంతరంగా అభివృద్ధి చెందుతుందన్నారు. యువతకు స్థానికంగానే పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. మర్లు, ఎస్సార్ నగర్ కాలనీ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మర్లు ప్రధాన రహదారిలో శ్రీరామనవమి సందర్భంగా ఏర్పాటుచేసిన శోభాయాత్రలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కొరమోని నర్సింహులు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, వివిధ దేవాలయాల కమిటీ సభ్యులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గండీడ్: మండల పరిధిలోని వెన్నచెడ్ బండమీది రామస్వామి దేవాలయంలో గురువారం శ్రీరామనవమి సందర్భంగా గ్రామ సర్పంచ్ పుల్లారెడ్డిదంపతులు,గ్రామస్తులు మధ్య అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ,ఉమ్మడి రంగారెడ్డి జిల్లాడీసీసీబీచైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి,జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, పీఎసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ఉప్పరి గోపాల్,సింగిల్ విండో డైరెక్టర్ రాం రెడ్డి,రామచంద్ర రెడ్డి,గిరిధర్ రెడ్డి,కొమురె లక్ష్మయ్య పాల్గొన్నారు.

కన్నుల పండుగగా కల్యాణం

మహమ్మదాబాద్ : సీత రాముల కళ్యాణం మహోత్సవం మండల వ్యాప్తంగా కన్నుల పండుగగా నిర్వహించారు. గాదిర్యాల్ గ్రామంలో శ్రీరామనంద జ్ఞానతపోవ ఆశ్రమంలో,మహమ్మదాబాద్ రామాలయంలో, కంచింపల్లిలో పాలు దేవాలయంలో సీతరాముల కళ్యాణం పురస్కరించుకొని గురువారం సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణ వేడుకల్లో పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి మహమ్మదాబాద్, కంచింపల్లి గ్రామంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ వేడుకలు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ డీసీసీబీ కాకులవరం రుద్రా రెడ్డి, పీఎసీఎస్సీ చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి,ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, పీఎసీఎస్సీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు గిర్ధర్ రెడ్డి, సర్పంచ్‌లు పెరికిటి వెంకట్రాంరెడ్డి,పార్వతమ్మ, ఎంపీటీసీలు కోట్ల రాములమ్మ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : మండల కేంద్రంతో పాటు వాడియాల, మున్ననూర్ , వేముల, వల్లపు రావు పల్లి ,కంచనపల్లి, బైరంపల్లి, కొత్తపల్లి , వెల్గోమ్ముల, తదితర గ్రామాలలో కన్నుల పండుగగా సీతారాముల కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. వాడియాల గ్రామంలో జడ్చర్ల టీఎన్జీవో తాలూకా అధ్యక్షులు తిరుపతయ్య దంపతులను శాల్వా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీలలో సీతారామ కళ్యాణం గురువారం అంగరంగ వైభవంగా హనుమాన్ దేవాలయాలలో గ్రామ పెద్దలు సర్పంచ్ కమిటీ చైర్మన్ ల ఆధ్వర్యంలో కళ్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. హన్వాడ:మండలంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఇబ్రహీం బాదులో రామాలయంలో, గంగర్లపాడు ఆంజనేయ స్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహమ్మదాబాద్ కంచన్పల్లి ,వెంకటరెడ్డి పల్లి ,కొలింపల్లి ,తిరుమలగిరి, ఇబ్రహీంబాద్ ,గ్రామాల ప్రజలే కాకుండా చుట్టుపక్కల మండలాల నుంచి భక్తులు హాజరై కళ్యాణ పూజాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మమ్మ , అంజలి రెడ్డి, కొల్లూరు అంజయ్య ,పూజారి గాంధ్ల రవి దర్శన్ రెడ్డి ,బెస్త యాదయ్య ,యువకులు, భజన మండలి భక్తులు పలువురు పాల్గొన్నారు.



శ్రీరామ నవమి కళ్యాణ ఉత్సవాలు

- సిర్సనగండ్ల, మన్నెంకొండకు తరలిపోయిన భక్తులు
- పెరిగిన ఉష్ణోగ్రతలతో ఉక్కిరి బిక్కిరయిన ప్రజలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

శ్రీరామ నవమి గురువారం కళ్యాణ ఉత్సవాలకు బక్తులు సిర్సంనగండ్ల, మన్నెంకొండకు తరలివెల్లారు. చిన్న పెద్దతేడా లేకుండా జరిగిన కళ్యాణ ఉత్సవాలకు తరలివెల్లారు. ప్రతి గ్రామంలోనూ... శ్రీరాముల వారి కళ్యాణ ఉత్సవాలు జరిగాయి. గుడి లేకున్నా కొన్ని గ్రామాలలో టెంట్లు వేసి ఈ కళ్యాణ ఉత్సవాలను నిర్వహించారు. తెలకపల్లి మండలం నడిగడ్డ, తాడూరు మండలం గుట్టలపల్లి గ్రామాలలో కళ్యాన ఉత్సవాలను వైబవంగా నిర్వహించారు. గ్రామస్తులు ఏకతాటిపై ఉండి సమూహంగా ఈ కళ్యాణ ఉత్సవాలు నిర్వహించడం ప్రత్యేకత కనిపించింది.ముఖ్యంగా నడిగడ్డలో శిథిలావస్థలో ఉన్న ఆంజనేయ, శివాలయం గుడులను తొలగించి అక్కడే నూతనంగా గుడులను నిర్మించేందుకు మూడు రోజుల క్రితం భూమి పూజ చేశారు.ఇక్కడ దేవాలయం లేకున్నా... టెంట్లు వేసి కళ్యాన ఉత్సవాలు నిర్వహించారు. ఇక జడ్చర్ల , నాగర్‌కర్నూల్, అచ్చంపేట, మహబూబ్‌నగర్, గద్వాల, వనపర్తి, నారాయణపేట జిల్లాల పరిధిలో సైతం కాళ్యాణాలు జరిపారు. ఈ ఉత్సవాలకు చిన్న పేద్ద తేడా లేకుండా జరపడం విశేషం.

ఉక్కపోతల మద్య ఉత్సవాలు

జిల్లాలో 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గాలి వీచడం లేదు. వడపోతలు మొదలయ్యాయి. ఇంతటి ప్రతికూల వాతావరణంలోనూ...కళ్యాణ ఉత్సవాలకు ప్రజలు హాజరవు తున్నారు. కొన్ని ముఖ్య దేవాలయాల దగ్గర ప్రాధమిక చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. యాత్రలు, జాతర ఉత్సవాలు ఏమైనా తప్పనిసరిగా ప్రాధమిక చికిత్సా కేంద్రాలు అందుబాటులో ఉంచాల్సింది. అయితే సిర్సినగండ్ల, మన్నెంకొండతో పాటు ఇతర ప్రాంతాలలలో ఎక్కడా ఈ ప్రాధమిక చికిత్సా కేంద్రాల ఏర్పాటు చేయలేదు. దీంతో అస్వస్థతకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని భక్తులు తెలిపారు.





మూగజీవాలకు మేత ఏదీ ?

- రైతులకు పశువుల దాన సరఫరా చేయని ప్రభుత్వం
- గొర్రెలను ఇచ్చారు మేపడానికి స్థలం లేదు
- గొర్ల కాపర్ల ఆవేదన.
- మేతలేక సంతకు వెళుతున్న పశుసంపద





నవతెలంగాణ- బాలానగర్

ప్రభుత్వం గొర్ల కాపరుల కోసం రెండు విడతలుగా లక్కీడ్రాతో గొర్ల కాపరులను ఎంపిక చేసి వారికి పశుసంవర్ధక శాఖ ద్వారా గొర్రెలను పంపిణీ చేశారు. ప్రభుత్వం గొర్ల కాపరులకు బంజరు భూములు లేకపోవడంతో భూములకు రెక్కలు రావడంతో ఆ రైతులు తమ తమ పొలాల చుట్టూ ఫినిషింగ్ వైర్ ఏర్పాటు చేసుకోవడంతో వెంచర్ చేయడంతో గొర్ల కాపరుల ఆవేదన ఎక్కువైంది. బాలానగర్ మండలం అమ్మపల్లి గొర్రెల కాపర్లు ఇతర మండలాల్లోకి వెళ్లి ఏటి కాలువల కింద చెరువుల కింద పచ్చి మేత కోసం వెతుకులాడుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా గొర్ల కాపరులు నల్గొండ జిల్లాలో పచ్చి మేత కోసం ఏడాది పొడవునా వెళ్లి గొర్లను మేత కోసం వెళ్లి వస్తున్నారు. అయితే బాలానగర్ మండలంలో అటవీ ప్రాంతం బంజరు భూములు ఎక్కువగా లేకపోవడంతో గొర్ల కాపరులు పాడి రైతులు వెంచర్లలో తమ తమ పాడి ఆవులను పచ్చి మేత కోసం వెతుకులాడుతున్నారు. గతంలో ప్రభుత్వం పశువులకు దాన సరఫరా చేసేది నేటి వరకు దాన సరఫరా చేయకపోవడంతో గొర్ల కాపరులు. రైతన్నలు పచ్చి మేతలేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు తెలిపారు. కనీసం వట్టిగడ్డి కూడా లేకపోవడంతో మూగజీవాలను జడ్చర్ల మండలం కావరం పేట. షాద్‌నగర్ మండలం సర్దార్ పశువుల సంతలో అమ్ముకుంటున్నట్లు తెలిసింది. ఇప్పటికైనా ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా పశువులకు దాన సరఫరా చేయాలని రైతన్నలు కోరారు.



ఫామ్ ఆయిల్ తోటల పరిశీలన

కొత్తకోట : మండలంలోని పామాపురంలో రైతు రవీందర్‌రెడ్డి 10 ఎకరాల్లో సాగు చేస్తున్న పామ్ ఆయిల్ తోటను, మామిడితోటలను దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గురువారం పరిశీలించారు. కొత్త రకం పంటలు వేసుకోవాలని రైతులకు సూచించారు. పంట సాగులోకి వచ్చాక మంచి రాబడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్ , ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్ , సింగిల్ విండో అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీ గోవింద్, మాజీ సర్పంచి ఉమామహేశ్వర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ సాక బాలనరాయన, జిల్లా యూత్ నాయకులు కే.శ్రీనివాస్, మాజీ సీడీసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, మాజీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, అమ్మపల్లి బాలకృష్ణ, కౌన్సిలర్ రాంమోహన్ రెడ్డి, యువనాయకులు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పోటీలు ప్రారంభం



ఆత్మకూర్ : శ్రీరామనవమి సందర్భంగామండలంలోని మూలమల్ల గ్రామంలో గురువారం గ్రామపెద్దల ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు సంబంధించి ఎద్దుల గిరిక పోటీలను ఆత్మకూరు సీఐ ఎస్. రత్నం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజం అని, పోటీలు, పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రశాంత్ రాజు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గౌని వేణుగోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ రంగారెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అక్కల ఆనంద్ గౌడ్, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు భీమన్న, ఎద్దులతో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

'పది' పరీక్షలపై స్వల్పమార్పులు

నవతెలంగాణ - వనపర్తి

ఏప్రిల్ 3 నుంచి జరుగనున్న పది పబ్లిక్ పరీక్షల వేళల్లో చేయబడిన స్వల్ప మార్పులను గమనించ వలసిందిగా విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజూ పరీక్ష వేళలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు ఉంటాయని తెలిపారు. కాగా మొదటి రోజు ప్రథమ భాషగా కాంపోజిట్ కోర్సు తీసుకున్న అభ్యర్థులకు మాత్రం మధ్యాహ్నం 12.50 వరకు పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. ఉదయం 9:30 నుంచి 11:30 వరకు 2 గం. పార్ట్-1 పేపర్ , 11.50 నుంచి మధ్యాహ్నం 12.50 వరకు పార్ట్-2 పేపర్లు రాయాల్సి ఉంటుందని డీఈఓ తెలిపారు. పార్టు-1 సమాధాన పత్రాలు తీసుకుని పార్ట్-2 ప్రశ్నపత్రాలు సమాధాన పత్రాలు ఇవ్వడానికి వీలుగా సమయం కేటాయించబడిందని అన్నారు. జనరల్ సైన్స్ పరీక్ష రోజున ఉదయం 9:30 నుంచి 11.00 గంటల వరకు ఒకటిన్నర గంటలు ఫిజికల్ సైన్స్, 11. 20 నుంచి 12.50 వరకు ఒకటిన్నర గంటలు బయలాజికల్ సైన్స్ పేపర్లు ఉంటాయని, 11.00 గంటల నుంచి 11. 20 వరకు ఫిజికల్ సైన్స్ సమాధాన పత్రాలు తీసుకొని బయోలాజికల్ సైన్స్ ప్రశ్నపత్రాలు, సమాధాన పత్రాలు ఇవ్వడానికి సమయం కేటాయించబడిందని తెలిపారు. పార్ట్-బిట్ పేపర్ 15 నిమిషాల ముందు మాత్రమే ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. ఫిజికల్ సైన్స్ పేపర్ కు ఉదయం 10:45 గంటలకు బయాలజికల్ సైన్స్ పేపర్ కు మధ్యాహ్నం 12.35 గంటలకు పార్ట్-బి బిట్ పేపర్ ఇవ్వబడుతుందని స్పష్టం చేశారు. మిగిలిన అన్ని సబ్జెక్టులకు మాత్రము అరగంట ముందు మాత్రమే అనగా మధ్యాహ్నం 12.00 గంటలకు బిట్ పేపర్ ఇవ్వనున్నట్లు తెలిపారు. మూడవ రోజు ఆంగ్ల భాష పరీక్షరోజు మాత్రం బిట్ పేపరు ప్రశ్నాపత్రంతో కలిపి ఇవ్వబ డుతుం దని, విద్యార్థులు ఈ విషయం గుర్తించాలని,నిర్దిత సమయానికి 5 నిమిషాల మించి(9.35గం.కు) ఆలస్యంగా పరీక్ష కేంద్రానికి వచ్చినచో కేంద్రంలోనికి అనుమతింపబడరని ఈ విషయాలను విద్యార్థులు గమనించాలని సూచించారు.ప్రభుత్వ గుర్తింపు కార్డు పొందిన వారు తప్ప ఇతరులు ఎవ్వరూ పరీక్ష కేంద్రం లోనికి వెళ్లకుండా నిషేధాజ్ఞలు విధించబడ్డాయని తెలిపారు. విద్యార్థులు, ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపర్డెంట్లు, డిపార్టెంటల్ అధికారులతో సహా ఎవరికి సెల్ ఫోన్ గాని ఇతర ఎలక్ట్రానిక్ సామాగ్రి గాని పరీక్ష కేంద్రం లోనికి తీసుకొని పోవడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. విద్యార్థుల బస్సులో హల్ టికెట్ చూపిస్తు ఫ్రీ గా అప్అండ్ డౌన్ చేయవచ్చు. విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల దగ్గర విద్యుత్ సరఫరా నిరంతరాయంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.

వంతెన నిర్మాణం పూర్తయ్యేదెప్పుడో..?

- ఇబ్బందుల్లో ప్రయాణికులు, ప్రజలు
- మధ్యలోనే పనుల నిలిపివేత
- అయోమయంలో స్థానికులు
- నిర్మాణ పనులు చేపట్టాలని ప్రజలు, ప్రయాణికుల వేడుకోలు



ఆత్మకూరు : ఆత్మకూరు - వనపర్తి రోడ్డు మధ్యలో ఉన్న నెల్విడి మదనాపురం వద్ద ఊక చెట్టు వాగుపై చేపట్టిన వంతెన నిర్మాణ పనులు నిలిచిపోవడంతో భవిష్యత్‌లో ప్రజలకు ప్రాణసంకటంగా మారనుంది. ఈ విషయంపై "నవ తెలంగాణ" స్థానికుల నుంచి సమాచారం సేకరించింది. ఆత్మకూరు నుంచి వనపర్తి జిల్లా కేంద్రానికి ప్రజలు వివిధ పనులనిమిత్తం నిరంతరం రాకపోకలు కొనసా గిస్తుంటారు. అరగంటకు ఒక బస్సు సౌకర్యం ఉంది. వివిధ కార్యాలయాల్లో విధులు నిర్వహించే వారు ఆత్మకుర్‌కు వనపర్తి నుంచి రాకపో కలు కొనసాగిస్తుంటారు. అదేవిధంగా మధునాపురం నందు రైల్వే స్టేషన్ ఉండ టంతో కర్నూలు, హైదరాబాద్ వెళ్లేందుకు ప్రజలకు అందుబాటులో ఉన్నది. అయితే కాజ్‌వే 200 మీటర్లు, ఇది కొన్నేళ్ల క్రితం నిర్మించడంతో శిథిలావస్థకు చేరుకుంది. ఎత్తు తగ్గిపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు కాజ్ వే పై నీటి ప్రవాహం ఎక్కువగా ప్రవహిస్తోంది. దీంతో ఈ కాజ్‌వే పైభాగాన సరలసాగర్ ప్రాజెక్టు ఉండటంతో ఇచ్చట ఆటోమేటిక్ సైఫన్లు ఉండటంతో ఆకస్మాత్తుగా నీరు ఎక్కువ అయినప్పుడు ఆటోమేటిక్‌గా తెరుచుకోవడంతో నీరు కాజ్‌వే పై విపరీతంగా ప్రవహిస్తోంది. దీంతో రాకపోకలు నిలిచిపోయి ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు లేకపోలేదు. గత వర్షాకాలం ఐదుగురు మృత్యువాత పడ్డ సంఘటనలు చోటుచేసుకున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆత్మకూరు పట్టణానికి చెందిన కురుమూర్తి కొత్తకోట ప్రైవేట్ కళాశాల లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తూ ప్రతిరోజు బైక్ పై రాకపోకలు కొనసాగించేవాడు అయితే ఒక రోజు సాయంత్రం నీటి ప్రవాహాన్ని గమనించక కాజ్‌వేపై వస్తూ.. మార్గ మధ్యలోనే కొట్టుకుపోయి మృతి చెందాడు. ఈ సంఘటనను మరిచిపోక ముందే కొకుట్ల గ్రామానికి చెందిన తల్లికూతుళ్లు కొత్తకోట బంధువుల దగ్గరకు వచ్చి తిరుగు ప్రయాణంలో బైక్ పై వెళ్తుండగా ఈ నీటిలో పడి కొట్టుకుపోయి మృతి చెందారు. అప్పట్లో కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సందర్శించే బాధిత కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్కరికీ నాలుగు లక్షల చొప్పున అందిస్తానని ప్రకటించడం జరిగింది. త్వరలోనే బ్రిడ్జ్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని స్థానికులు పేర్కొంటున్నారు. అప్పటి జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష ఇదివరకు ఉన్న టెండర్ రద్దుచేసి కొత్తగా పిలుస్తామని చెప్పారు.ఇదివరకు బ్రిడ్జ్ నిర్మాణం నిమిత్తం రహదారులు ,భవనాల శాఖ ఆధ్వర్యంలో ఊక చెట్టు వాగు వంతెన నిర్మాణానికి జనవరి 25, 2017 న అంచన విలువ రూ.9.25 కోట్లతో అప్పటి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆల వెంకటేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత పనులు ప్రారంభించి గుంతలు తీశారు. నీరు ఎక్కువగా వస్తుండటంతో కాంట్రాక్టు మధ్యలోనే వదిలేశాడు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఎలాంటి నిర్మాణ పనులు చేపట్టలేదని లక్ష్మి పల్లి గ్రామస్తులు పేర్కొన్నారు. ఇటీవల వర్షాకాలంలో ప్రమాదం జరిగినప్పుడు తాత్కాలిక ఇనుప కంచె ఏర్పాటు చేసి వదిలేశారు. ప్రస్తుతం వేసవికాలం కావడంతో వంతెన నిర్మాణ పనులకు అనువుగా ఉంటుందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైన కాజ్‌వె వద్ద ప్రమాదాలు చోటుచేసు కోకుండా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

వంతెన నిర్మాణం చేపట్టాలి

" త్వరగా నిర్మాణ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించాలి. నిర్మాణం చేపడితే ప్రయాణికులు, పాదచారులకు ఉపయోగకరంగా ఉంటుంది.

- నరేందర్, తాహసీల్దార్, మదనాపురం.



"వర్షాకాలం వస్తే ఇబ్బందే..

వర్షాకాలం వస్తే.. చాలా ఇబ్బందిగా ఉంటుంది. ప్రతి పనికి మదనాపురం, కొత్తకోట వెళ్తాం. ఇప్పటికైనా వంతెన నిర్మాణం చేపట్టాలి.

- బీ. నరసింహ , నెల్విది.



పనులు ప్రారంభించాలి..

"ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్నాం. నిర్మాణం పూర్తి కాలేదు. ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందస్తుగా త్వరగా పనులు ప్రారంభించాలి.

- బీ. రాములు, లక్ష్మి పల్లి.



వంతెన నిర్మాణ పనులు పూర్తిచేయాలి

"తన భర్త కురుమూర్తి ఈ ఘటనలో కోల్పోయాడు. మరొ కరు మృత్యువాత పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. వంతెనను నిర్మించాలి.

- జ్యోతి , ఆత్మకూరు.

అంబేద్కర్, పూలే సందేశ్ బైక్ యాత్రలను జయప్రదం చేయండి



నవతెలంగాణ - వనపర్తి

ఏప్రిల్ మహనీయుల మాసం అని, ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా జరిగే అంబేద్కర్ పూలే సందేశ్ యాత్రలను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యపు రాధాకృష్ణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో దానికి సంబందించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తిని పోరాట పటిమను దళితులకు బడుగు బలహీన వర్గాలకు తెలియజేసి చైతన్యవంతం చేయడం కోసం ఈ యాత్రలను చేపడుతున్నామని అన్నారు.రాజ్యాంగాన్ని రక్షించు కోవాలని, ప్రభు త్వ రంగాన్ని రిజర్వేషన్లను కాపాడుకోవాలని అన్నారు.భావ ప్రకటన స్వేచ్ఛ హరించ బడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం స్థానంలో మనువాదప్రాచీన రాజ్యాంగాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో కేవీపీఎస్,జిల్లా ఉపాధ్యక్షులు గంధం గట్టన్న, జిల్లా నాయ కులు బీసన్న, శివ, రఘు, రంగస్వామి,కురుమయ్యలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు పోరాడుదాం



ఆత్మకూరు : ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు ఉద్యమిద్దాం అని రాష్ట్ర అధ్యక్షులు రాయకంటి రాందాస్ పేర్కొన్నారు. గురువారం న్యూఢిల్లీలోని తెలంగాణ భవనం వద్ద మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఎస్సీ వర్గీకరణ సాధనకు సుదీర్ఘమైన పోరాటాలు మాదిగ సంఘాల్లో ద్వారా కొనసాగిస్తూనే ఉన్నాయని అన్నారు. రాష్ట్రపతి ఆర్డినెన్స్ ద్వారా నాలుగు సంవత్సరాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వర్గీకరణ సుప్రీంకోర్టులో సాంకేతిక లోపాలు చూపించిన రద్దు చేసిందని తెలిపారు. తిరిగి పోరాటాలతో కేంద్ర ప్రభుత్వంతో జస్టిస్ ఉష మేహరా కమి షన్ నివేదిక సమర్పించిందన్నారు.పంజాబ్ రాష్ట్రంలో ఐదుగురు జస్టిస్‌లతో కూడిన సుప్రీం కోర్టును ఆశ్రయిస్తే ఉమ్మడి ఎస్సీ వర్గీకరణలో అసమానతలు ఉన్నాయని, కనుక 9 మంది జడ్జీలతో కూడిన బెంచ్ పునర్ ఆలోచనలు చేయమని సూచించిందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా బీజేపీ ప్రభుత్వం పూర్తి మె జార్టీ వస్తే 100 రోజుల్లో వర్గీకరణ పార్లమెంటులో చట్టం అమలు చేస్తామని నమ్మించి మోసం చేసిందని ఆరోపించారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ,మహిళా బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. నూతన పార్లమెంటుకు భవనానికి అంబేద్కర్ పేరుపెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక మంలో రాష్ట్ర నాయకులు ఆర్. అశోక్ మాదిగ , మెట్టు అంజమ్మ, మహిళా నాయకులు, కురుమూర్తి, అమరచింత విజయ్ పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను ప్రారంభించండి

- జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. అజయ్



ఆత్మకూరు : రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు శిబిరాన్ని అమరచింతలో ప్రారంభించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి ఉపాధ్యక్షులు ఎస్. అజయ్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో ఈ పథకం ప్రారంభించి రెండు నెలలు అవుతున్న అమర చింత పట్టణంలో మాత్రం ఇంతవరకు ప్రారంభించలేదు అన్నారు. దీంతో ప్ర జలు పక్కన ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో గ్రామాలకు వెళ్లి పరీక్ష చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అమరచింత మున్సిపాలిటీలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించాలని కోరారు.

కల్యాణం.. కమనీయం

- ఘనంగా శ్రీరామనవమి వేడుకలు
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- ప్రత్యేక పూజలు, అన్నదానం
- కుటుంబ సతీసమేతంగా పాల్గొన్న మంత్రి







నవ తెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని పలు దేవాలయాల్లో శ్రీరామనవమి వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమి పర్వదినం నేపథ్యంలో స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే సీతారాముల కల్యాణానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి కాలినడకన కుటుంబ సమేతంగా హాజరై పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. జిల్లా కేంద్రంలోని రామాలయంలో, కేడీఆర్ నగర్, వల్లబ్ నగర్, గాంధీ చౌక్ లోని చింతల హనుమాన్ దేవాలయాలతో పాటు పలు ఆలయాల్లో శ్రీరామనవమిని వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పట్టణంలోని ప్రజలంతా సీతారాముల కల్యాణంలో పాల్గొని పూజలు చేశారు. భక్తులు పట్టు వస్త్రాలు, కానుకలను సమర్పించి తమ మొక్కలు చెల్లించుకున్నారు.

వీపనగండ్ల : శ్రీరామనవమిని పురస్కరించుకొని మండలకేంద్రంతో పాటు వల్లభాపురం , గోపాల్‌దిన్నె , గోవర్ధనగిరి,సంగి నేనిపల్లి తదితర గ్రామాల్లోని ఆలయాల్లో గురువారం సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆయా ఆలయాల్లో నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆ గ్రామాల్లోని నాయకులు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారా వును శాలువాతో సన్మానించారు. సంగినేనిపల్లిలో కొల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ నాయకులు చింతలపల్లి జగదీశ్వర రావు హాజరై తీర్థప్రసాదాలను స్వీకరించారు.అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో రైతు బంధు మాజీ మండల అధ్యక్షుడు వల్లభాపురం నారా యణరెడ్డి, సర్పంచ్ రవీందర్‌రెడ్డి సింహారెడ్డి, ఎంపీటీసీలు భాస్కర్‌రెడ్డి, ఈశ్వ రమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట : శ్రీరామనవమి సందర్భంగా కొత్తకోట మండలం పామపురం గ్రామంలోని రామాలయంలో రాములోరి కల్యాణం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి దంపతులు పాల్గొని కల్యాణాన్ని జరిపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు.

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంతో పాటు వివిధ గ్రామాల్లో సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు. పట్టణంలో వెంకటేశ్వర ఆల యంలో ఆలయ కమిటీ సభ్యులు కూరుమన్న, శ్రీదర్ గౌడ్, వేద పండితుల ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణంను ఘనంగా నిర్వహించారు.రాఘ వేంద్ర స్వామి, మేడపల్లి ఆంజనేయ స్వామి, బాలకిష్టాపురం అభయాంజనేయస్వామి ఆలయాల్లో సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు. సీతా రాముల కల్యాణానికి మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి పంపిన మంచి ముత్యాల తలంబ్రాలను పట్టణంలోని వెంక టేశ్వర స్వామి, రాఘ వేంద్రస్వామి, మేడపల్లి అంజనేయస్వామి ఆయా దేవాలయాల కమి టీకి దివాంజి ప్రభాకర్‌రావు అందజేశారు.అమరచింత పట్ట ణంలో జరిగిన కల్యాణానికి రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ సాయి చంద్ ముఖ్యఅతిథిగా హాజరై పట్టు వస్త్రాలు సమర్పించారు. వీజీఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు వరకటం జగన్నాథ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ కుమార్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు టీ. రమేష్, మనోహర్ రాజు, జే. నరసింహ, విజయ్ భాస్కర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జుబేర్, మహంకాళి విష్ణు, వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.





నేడు ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీ

వీపనగండ్ల : శ్రీరామనవమి పండుగ సందర్భంగా వీపనగండ్లలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఫ్రెండ్స్ క్లబ్ యూత్" నిర్వాహకులు పేర్కొన్నారు. మొదటి బహుమతిగా రూ. 10000లు, రెండో బహుమతిగా రూ. 5000లు అందజేయనున్నట్లు తెలిపారు. ముంత మల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు ముంత శివయాదవ్, శివలు సహకరించినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఉత్తమ కార్యకర్తగా ఎండీ గౌస్

- చంద్రబాబు, బాలకృష్ణ చేతుల మీదుగా అవార్డు



నవతెలంగాణ - వనపర్తి

తెలుగుదేశం పార్టీ ఉత్తమ కార్యకర్తగా ఎండీ గౌస్‌ను ఎంపిక చేసి టీడీపీ ఘనంగా సన్మానించింది. తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఎండీ గౌస్ ను ఉత్తమ కార్యకర్తగా గుర్తించిన రాష్ట్ర పార్టీ బుధవారం హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో తెలుగుదేశం పార్టీ ఎండీ గౌస్ ను ఘనంగా సన్మానించింది. మాజీ ముఖ్యమంత్రి , తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా ఎండీ గౌస్ ను శాలువాతో సన్మానించి, మెమోంటో అందజేశారు.పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ.. సీనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యుడిగా ఎండీ గౌస్ పార్టీకి ఎనలేని కృషి చేశాడని అన్నారు. ఇటీవల నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో పార్టీ సభ్యత్వాలను చురుకుగా చేయించి నందుకు గౌస్ కు ఈ అరుదైన గౌరవం దక్కిందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు బోలమోని రాములు సంతోషం వ్యక్తం చేశారు. తనకు ఈ గౌరవం దక్కడం ఎంతో సంతోషంగా ఉందని, అందుకు కారణమైన నారా చంద్రబాబు నాయుడు, నందమూరి బాలకృష్ణ, రావుల చంద్రశేఖర్ రెడ్డి, కాసాని జ్ఞానేశ్వర్, నాగర్ కర్నూల్ పార్లమెంటు అధ్యక్షులు బీ.రాములు, టీడీపీ జిల్లా నాయకులకు ఎండీ గౌస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



వీపనగండ్ల : మండలంలోని తూముకుంట వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను జిల్లా కేంద్రం నుంచి వచ్చిన స్పెషల్ టీం అంజాద్ అలీ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ఐదు ఇసుక ట్రాక్టర్లతో పాటు రెండు జేసీబీలను పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచ్చలవిడిగా రాత్రి,పగలు సమయంలో ఇసుకను తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా నష్టం వాటిల్లేవిధంగా,అనుమతులు తీసుకున్న వాటికన్నా ఎక్కువ ట్రిప్పులను ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారని అధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆరోపించారు. ఎస్ఐ రామన్ గౌడ్ ఇకపై ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసు కుంటామన్నారు.కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



ఆస్పత్రి భవనాన్ని ప్రారంభించని అసమర్థత ప్రభుత్వం

- డీసీసీ జిల్లా అధ్యక్షుడు చిక్కుడు వంశీకృష్ణ



అచ్చంపేట రూరల్: అచ్చంపేట పట్టణంలో వందపడకల ఆస్పత్రి నిర్మాణం పూర్తిచేసుకున్న కానీ ప్రారంభించలేని అసమర్థత పాలన సీఎం కేసీఆర్‌ది అని డీసీసీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆరోపిం చారు. గురువారం పట్టణంలోని ఆసుపత్రిని నిర్మాణం పూర్తిచేసుకున్న వం దపడకల ఆస్పత్రిని కాంగ్రెస్‌శ్రేణు లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భం గా ఆయన మా ట్లాడుతూ.. పట్టణంలో పేదలు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న వందపడకల ఆస్పత్రి ఇంత వరకు ప్రారంభం కాలేదని,వందపడకల ఆస్పత్రిలో చికిత్సకోసం ఎంతో మంది రోగులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి డాక్టర్ల కోసం ఎదురు చూస్తున్న ఉదయం 10:40 గంటలు కావస్తున్న ఒక్క డాక్టర్ అందుబాటులో లేరని ఆరోపించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో పారా మెడికల్ సిబ్బంది సమయపాలన పాటించడం లేదన్నారు. మూడురోజుల్లో అచ్చం పేట ప్రభుత్వ ఆస్పత్రి వారంరోజుల్లో వందపడకల ఆస్పత్రి సెట్‌కా కపోతే కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిరసన చేస్తామని హెచ్చరించారు.సీనియర్ నాయకులు శ్రీనివాసులు,డిప్యూటీ సర్పంచ్ చంద్రమౌళి, నా యకులు అంతటిమల్లేష్, ఆనంద్, గణేష్, ఖాదర్ పాల్గొన్నారు.

దుండగులను అరెస్ట్ చేయాలి

తాడూర్ : తాడూరు మండల దళిత సంఘాల ఆధ్వర్యంలో గరువారం సంఘాల సమావేశం నిర్వహించారు. దళిత మండల దళిత నాయకులు బరిగెల బాల వెంకటయ్య చింత సత్తి మాట్లాడుతూ.. మహబూబ్‌నగర్ జిల్లాలోని కోయిలకొండ మండలం వింజమూరులో ఏప్రిల్ 14న ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు ఈ నెల 28న అర్ధరాత్రి విగ్రహాన్ని ధ్వంసం చేశారన్నారు. దుండగులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో కురుమూర్తి కర్నే అర్జున్, మంచల మల్లేష్, పరుశురాములు, రాజు, సైదులు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

తిమ్మాజిపేట : ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి జన్మదిన సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకులు బీదవారికి నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు కోట్లప్రకాష్ గురువారం మండలంలోని పోతిరెడ్డిపల్లిలో ఎమ్మెల్యే జన్మదిన పురస్కరించుకొని గ్రామంలో నిరుపేదలైన 50కుటుంబాల దాకా నిత్యావసర సరుకులు 10కేజీల సన్నబియ్యం వివిధ రకాల పప్పులు కారంపొడి పసుపు ఉప్పు మంచి నూనె, అలాగే మహిళలకు చీరలు జాకెట్, పురుషులకు కొత్త బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోట్ల ప్రకాష్ మాట్లాడుతూ.. మునుముందు ఇంకా సామాజిక సేవ కార్యక్రమాలను చేపడతామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, తాలూకా కుర్వ సంఘం అధ్యక్షుడు దన్నే శ్రీనివాసులు, రాజ్‌కుమార్, గ్రామ అధ్యక్షుడు తంగెళ్ల గోపాల్‌రెడ్డి, జగ్జీవన్‌మనోహర్, శివశంకర్, సుధాకర్, మల్లేష్, మధు, మల్లేష్, రమేష్, ఆంజనేయులు, నాగరాజు పాల్గొన్నారు.



ఫొటోగ్రాఫర్స్‌కు క్రికెట్ కిట్ పంపిణీ



నవ తెలంగాణ -కందనూలు

జిల్లా కేంద్రంలో గురువారం శ్రీరామనవమి పురస్కరించుకొని ఫొటోగ్రాఫర్స్‌కు జిల్లా అధ్యక్షుడు రమేష్ కొప్పుల స్థానిక బాలుర ఐస్కూల్ మైదానంలో క్రికెట్‌కిట్ పంపిణీ చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు నేతాజీగౌడ్ పాల్గొని వారు రమేష్ కొప్పులను అభినందించారు. అనంతరం వారు ఫొటోగ్రాఫర్స్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఫొటోగ్రాఫర్స్ వృత్తి పరంగానే కాకుండా క్రీడారంగంలో పాల్గొనాలని మంచి పేరుతేవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేష్‌యాదవ్, జిల్లా కో-శాధికారి కేశవ్, మాజీ జిల్లా అధ్యక్షుడు గంధం ప్రసాద్, తాలూకా అధ్యక్షుడు రాఘవులు, ప్రధాన కార్యదర్శి బెల్లం నరసింహ, కో-శాధికారి శివ, శ్రీకాంత్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సర్వతోముకాభివృద్ధికి శిశు మందిరాల కృషి

- డాక్టర్ బంధం బాల్ నారాయణ



అచ్చంపేట రూరల్ : శిశు మందిరాలు విద్యార్థి యొక్క సంపూర్ణ వికాసానికి, సర్వతోముకాభివృ ద్ధికి సరస్వతీ శిశు మందిరాలు కృషి చేస్తున్నాయని డాక్టర్ బంధం బాలనారాయణ అన్నారు. గురువారం పట్టణంలో శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ బంధం బాల నారాయణ మాట్లాడుతూ.. శిశుమందిరాలు విద్యార్థులకు నైతిక విలువలు నేర్పిస్తూ, మనసంస్కృతి సంప్రదాయాలను జాతీయ భావాలతో సనాతన ధర్మం గురించి బోధిస్తూ విద్యార్థులను మార్గదర్శనం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల క్రాంతి కుమార్, సుధాకరయ్యా, కోట భాస్కర్, గార్లపాటి పాండురంగం, వెంకటేశ్వర శర్మ వెంకటేష్, గణేష్, మాధవి, అనిత, ఉదయకుమారి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ కలలుగన్న రాజ్యం రావాలి

- గొంగళ్ల రంజిత్‌కుమార్



ధరూర్ : మండలంలోని గొంగళ్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో 14వ రోజు కొనసాగిన నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర గురువారం ఉదయం ర్యాలంపాడు నుంచి కోతులగిద్ద వరకు కొనసాగింది. మధ్యాహ్నం భోజనం విరామం తర్వాత సాయంత్రం కొత్తపాలెం, కొత్తపాలెం తాండ, అల్వాల్‌పాడు వరకు చేరింది. అలాగే నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రలో భాగంగా ర్యాలంపాడు గ్రామానికి విచ్చేసిన సందర్భంగా గొంగళ్ల రంజిత్‌కుమార్‌కి గ్రామస్తులు, మహిళామణులు పెద్దఎత్తున స్వాగతంపలికారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్‌కుమార్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదవర్గాలను చైతన్యం చేయడానికి నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర గ్రామ గ్రామాన ప్రజలను ఐక్యమత్యం చేయడానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగా ముందుండి పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, అవనిశ్రీ, రంగస్వామి, పరుషరాముడు, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షుడు మునెప్ప, ఆంజనేయులు, కేటీదొడ్డి మండల నాయకులు అంజి, భీమన్ గౌడ్, ఏసు, రాము, హనుమంతు రెడ్డి, దస్తగిరి గౌడ్, ఎల్లేష్, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షుడు ప్రేమ్ రాజ్, కార్యదర్శి తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా రఘునాథరావు ఎన్నిక

నవతెలంగాణ -కందనూలు:



నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు బార్‌అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా వెల్దండ రఘునాథరావు ఎన్నికైయ్యారు. అసోసియేషన్ 2023-24 సంవత్సరానికి నూతన అధ్యక్షుడు ఎన్నికకు నిర్వహించిన ఎన్నికల్లో ఆయన మెజార్టీ సాధించి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లా డుతూ పూర్తిస్థాయిలో సేవలు అందిస్తారని అన్నారు. అలాగే నూతనంగా ఏర్పడిన బాడీతో సమన్వయం చేస్తూ పూర్తిస్థాయిలో పని చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. నూతనంగా ఎన్నికైన వారికి మాజీ ప్రెసిడెంట్ ఎం. శ్రీనివాసులు గుప్తా, సీనియర్ న్యాయవాదులు బ్రహ్మేశ్వరరావు, రాధాకృష్ణ, బాబు పీయర్స్, శ్రీని వాసులు, అహ్మద్ ఆలి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

కందనూలు: గురువారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఎమ్మె ల్యేకి అభిమానంతో సొంత తమ్ముడై అరుదైన జన్మదిన కానుకను మర్రన్న సోదర సమానుడు ముఖేష్ శ్యామల విన్నూత్న రీతిలో నియోజకవర్గ పరిధిలోని మర్రన్న అభివృద్ధి కార్యక్రమాలను మీని ట్యాంక్ బండ్‌పై సైకత శిల్పం వేయించి ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేకి పెన్సిల్‌తో వేసిన డ్రాయింగ్ ఫోటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ బీ డైరెక్టర్ జక్కరఘునందన్‌రెడ్డి పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వివిధ మండలాల లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాది ముభారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే తన జన్మదినం సందర్భంగా మున్సిపాలిటీలో డిగ్రీ చదివిన 53మంది నిరుపేద ముస్లిం మైనార్టీ యువకులకు, నాగర్ కర్నూల్ మండలంలోని 53మంది అనాథ విద్యార్థులకు రూ. 5వేలు అందజేశారు. పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం



తెలకపల్లిలో..



కందనూలులో..

తెలకపల్లి : మండల కేంద్రంలో పరిసర గ్రామాలైన తెలకపల్లి, రాకొండ, ఆలేరు తదితర గ్రామాల్లో గురువారం శ్రీరామనవమి పర్వదినోత్సవం సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని అశేష జనవాహిని మధ్య వేద పండితులు వైభవంగా నిర్వ హించారు. బుధవారం రాత్రి నుంచి ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించారు గురువారం ఉదయం రాకొండలోని రామకొండ గుట్టపై మండల కేంద్రంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో, ఎస్సీ కాలనీలోని ఉప సర్పంచ్ ఆర్ కృష్ణయ్య ఇంటి ప్రాంగణంలో, ఆలేరులోని ఆంజనేయ స్వామిఆలయ ప్రాం గణంలో ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణోత్సవం కనుల పండుగగా నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, మండల ప్రజా ప్రతినిధులు, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కందనూలు: శ్రీరామనవమి వేడుకలు నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో అట్టహాసంగా జరిగాయి. జిల్లా కేం ద్రంలోని సీతారామస్వామి ఆలయం, బిజినేపల్లి మండలం గంగారం రామస్వామి ఆలయం, తాడూరు మండలం గుట్టలపల్లి రామాలయంతోపాటు అన్ని గ్రామాల్లోని దేవాలయాలలో సీతారాము ల కల్యాణ ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సీతారా మస్వామి ఆలయంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి స్వామివారి కల్యాణానికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. కల్యాణ వేడుకలు తిలకించేందు కు భక్తులు అధిక సం ఖ్యలో తరలివచ్చారు. కళ్యాణం అనంతరం తీర్థప్రసాదాలు భక్తులలు స్వీకరించారు.

పెద్దకొత్తపల్లి : మండలం పరిధిలోని పెరుమాండ్లపల్లిలో సీతారాముల కల్యాణ మహెూత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహెూ త్సవంలో పెరుమాండ్లపల్లి సర్పంచ్ మానస విష్ణువర్ధన్‌రెడ్డి ఆహ్వానం మేరకు కొల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ సభ్యులు శ్రీ చింతలపల్లి జగదీశ్వర్‌రావు పాల్గొని సీతారామ కళ్యాణం స్వామి తిలకించారు. స్వామి వారి ఆశీస్సులు గ్రామ ప్రజల పైన ఎల్లవేళలా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండి. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ స్తులు బయ్యపురాజురెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పరమేష్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, రుక్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, శివరెడ్డి, కొండారెడ్డి, ముష్టిపల్లి సర్పంచ్ బత్తుల నాగమ్మకురుమయ్య, ఎంపీటీసీఖాజా, ఉపసర్పంచ్‌శివతేజ, యూత్ అధ్యక్షుడు మహేష్, శివ పాల్గొన్నారు.

వంగూరు: మండల కేంద్రంలో గురువారం సీతారాములూరి కళ్యాణం ఆలయ చైర్మన్ వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయం విద్యుత్‌దీపాలు మామిడి తోరణాలతో వైభవంగా రాములోరి కళ్యాణ ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ అక్కిలావణ్య ముఖ్యఅతిథులుగా పాల్గొని రాములూరి కళ్యాణం నిర్వహించారు. ఐదుమందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన దాతలు గుడ్ల నార్వకాశన్న, బాలరాజుగౌడ్, పెంకుల పర్వతాలు, కర్నాటి గెల్వయ్య, కృష్ణ, బద్ర లక్ష్మయ్య, బలరాకృష్ణయ్య, ఎర్రవోలు శ్రీను పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కొల్లాపూర్: మండల పరిధిలోని సోమశిలలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద గురువారం శ్రీ సీతారాముల కళ్యాణం మహెూత్సవం వైభవంగా నిర్వహించారు. శ్రీలలితా సోమేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ గోవింద్ రెడ్డి దంపతులు కళ్యాణం నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య రాములోరి కల్యాణం కనుల పండుగగా నిర్వహించారు. కల్యాణం చూసేందుకు మహిళలు పెద్దఎత్తున చేరుకున్నారు. అనంతరంఅన్నదానం నిర్వహించారు. అనంతరం ఆంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణానికి దాతలచే విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దిలేటి, ఉప సర్పంచ్ కేటూరి నారాయణ, విద్యా కమిటీ చైర్మన్ బోయనరసింహ, మాజీ జెడ్పీటీసీ జంబులయ్య, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ సందుఆంజనేయులు, మాజీ సర్పంచులు కే వెంకటస్వామి, ఆర్ వెంకటస్వామి, వెంకట్రాముడు, రామకృష్ణ, రామ్మోహన్, రమేష్, చేతూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో గురువారం శ్రీ రామనవమిని పురస్కరించుకొని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలను అందించారు. అనంతరం సీతారామ కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని, రాబోవు వర్షాకాలంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడిపంటలు పండాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ ఎస్ అధ్యక్షుడు విజయ సాగర్, ఎంపీపీ పాల్గొన్నారు. అనంతరం కోయిలకొండ మండల కేంద్రంలో సీతారాముల కల్యాణోత్సవంలో పార్లమెంట్ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అయిజ: మండలం పరిధిలోని మాలపేటపాత బస్టాండ్ ఎక్లాస్‌పూర్‌లో గురువారం సీతారాముల కల్యాణ మహెూత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు వీ ఎం అజయ్, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు తదతరులు పాల్గొన్నారు.

మాగనూరు: మండలంలోని నేరడగంలో గురువారం శ్రీ వీరఆంజనేయ ఆలయం వద్ద శ్రీ సీతారా మచంద్రమూర్తిల కల్యాణ మహెూత్సవం వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమి పుష్కరించుకొని శ్రీ పంచమా సిద్ధలింగమహా స్వాములు మాట్లాడుతూ.. సీతారాముల జీవితం ఆదర్శప్రాయం నిజాయితీ సన్మార్గానికి నిలువెత్తు నిదర్శనం అని చెప్పారు. అదేవిధంగా శ్రీరామనవమినీ పురస్కరించుకొని శ్రీ వీరాంజనేయ ఆలయానికి విరాళాలు సమర్పించినవారికి శాలువాతో శ్రీ పంచమా సిద్ధలింగ మహా స్వాముల వారి చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశోక్‌గౌడ్, ఎంపీటీసీకె. ఎల్లారెడ్డి, మాజీ సర్పంచులు ఉషనప్ప, విద్యాసాగర్, వార్డుమెంబర్లు ఉప్పరివెంకటేష్, ఉట్కూర్ మొగులప్ప, ఖలీల్ అహ్మద్, జి శంకరప్ప, ముష్టి కలప్ప, తిప్పన, అశోక్, అనంత్ రెడ్డి, నాగప్ప పాల్గొన్నారు.

ధరూర్ : మండల పరిధిలోని అనంతపురం, సంగాల గ్రామాల్లోని శ్రీరామనవమిని పురస్కరించుకొని శ్రీరాములు ఆలయాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులను పొందారు. అదేవిధంగా మల్దకల్ పరిధిలోని మద్దెలబండలోని ఆంజనేయ స్వామిఆల యంలో సీతారాముల కల్యాణం మహెూత్సవంలో ఎమ్మెల్యే హాజరైస్వామివారికి ప్రత్యేక పూజచేసి సీతారాముల ఆశీస్సులను పొందారు. మండల కేంద్రంలోని ఆం జనేయస్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం మహెూత్సవాన్ని నిర్వహించారు. మండల పరిధిలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణ వేడుకలలో మార్లబీడు, బురెడ్డిపల్లి, ధరూర్ గ్రామాల్లో దేవాలయాలలో నిర్వహించిన సీతారాముల కల్యాణ వేడుకలలో ఎమ్మెల్యే పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే జాంపల్లిలో సీతారా ములవారి కల్యాణం మహెూత్సవం వైభవం గా నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య వైస్ చైర్మన్ సరోజ మ్మ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, వైస్ ఎంపీపీ వీరన్న, మండల అధ్యక్షుడు రామకృష్ణరెడ్డి, మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు హనుమంతు, మండల అధ్యక్షుడు విజయ్, సర్పంచ్ జయమ్మ రమేష్‌నాయుడు, జయరాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, విజయరెడ్డి, బజారి రాము నారాయణ, కురుమన్న, శ్రీరాములు, ఆనంద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిమ్మాజీపేట: మండల కేంద్రంలో అభయ ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో శ్రీసీతారాముల కల్యాణ మహెూత్సవం వైభవంగా నిర్వహించారు. గురువారం తెల్లవా రు జామున ఆలయ అర్చకులు స్వామివారికి సుప్రభాతసేవ నిర్వహించారు. మంగళశాసనాలు గర్భగుడిలోని మూలమూర్తులకు పూజలు చేపట్టారు. సీతా రామచంద్రులకు స్థానిక సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్ కవితదంపతులు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. మాజీ ఎంపీపీ జయలక్ష్మి, ఎంపీటీసీ లీలా వతి, నాయకులు లింగం పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలోని బుధవార్ పేట్ ఆంజనేయస్వామి ఆయంలో చినబాల్‌రాజ్ ఆధ్వర్యంలో శ్రీ వీరభద్ర స్వామి దేవాలయాలలో మిర్యల రాజయ్య ఆధ్వర్యంలో సీతరాముని కళ్యాణం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే రాచూరు, కమటోనిపల్లి, పెద్దాపూర్, చెదురుపల్లి, చొక్కన్నపల్లి, గుండాల గ్రామాల్లో శ్రీ సీతారామ చంద్రస్వామి వార్ల కళ్యాణోత్సవం కనుల పండువగా నిర్వహించారు. సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి , ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ చిందం కృష్ణయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, సర్పంచ్ పెద్ది రామకృష్ణ, జయమ్మ పర్వతాలు, ఎంపీటీసీ గుత్తివెంకటయ్య, పూరి బాలరాజు, వజ్రలింగం పూరి రమేష్, సురేందర్, నాయకులు శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

కోడేరు: మండల కేంద్రంలోని రామాలయంలో గురువారం నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎ లేని సుధాకర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై పూజలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు జగదీశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి మన్నే శ్రీనివాస్‌రెడ్డిలు సుధాకర్‌రావును శాలువా తో సత్కరించారు. బాలపీరు, రామకృష్ణ, కృష్ణయ్య, మహేష్ పాల్గొన్నారు.



మాగనూరులో..



ధరూర్‌లో..



కోడేరులో..



వెల్దండలో..



తిమ్మాజిపేటలో..



పెద్దకొత్తపల్లిలో..





కొల్లాపూర్‌లో..



అయిజలో..



నారాయణపేట టౌన్‌లో..

చలో ఢిల్లీని జయప్రదం చేయాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాసులు

కొల్లాపూరల్: ఏప్రిల్ 5న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాసులు అన్నారు. గురువారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో ఎన్టీఆర్ చౌరస్తాలో వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చి న 8సవత్సరాల కాలంలో అమలుచేస్తున్న కార్పొరేట్, మతోన్మాద అనుకూల విధా నాలను, రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను తక్షణం విరమించుకోవాలని డిమాండ్‌చేశారు. కార్మికహక్కులు, కార్మికచట్టాల రక్షణ, 4లేబర్‌కోడ్‌లు రద్దు, విద్యుత్ సవరణబిల్లు ఉపసహరణ, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకా నికి బడ్జెట్ కేటాయింపులు, పనిదినాలు 200 రోజులకు పెంచాలని, రోజుకూలీ 600 రూపాయలు ఇవ్వాలని, ధరల పెరుగుదల నియంత్రణ, పంటకు గిట్టుబాటు ధర కల్పించి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ప్రభుత్వరంగ సం స్థలను కాపాడాలని, ప్రజా పంపిణీ వ్యవస్థ ను విస్తరింప చేయాలని తదితర డి మాండ్ల సాధనకై చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో రైతుసంఘం మండల కార్యదర్శి బి బాలాపీర్, వ్యవసాయ కార్మిక సం ఘం మండల కార్యదర్శి ఎం భాస్కర్, ఆవాజ్, జిల్లా నాయకులు సలీం, సీఐటీ యూ నాయకులు రవి, వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ చంద్రమౌళి, నాయ కులు శంకర్, రామయ్య, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్: ఏప్రిల్ 5న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహా కార్యదర్శి నరసింహ, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏమెలమ్మ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట చలోఢిల్లీ కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఢిల్లీలో నిర్వహించనున్న మజ్దూర్ కిసాన్ ర్యాలీని జయప్రదం చేయాలన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన 8సవత్సరాల కాలంలో అమలుచేస్తున్న కార్పొరేట్, మతోన్మాద అనుకూల విధా నాలను, రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను తక్షణం విరమించుకోవాలని డిమాండ్‌చేశారు. తదితర డిమాండ్ల సాధన కై చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, రైతులు, కూలీలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు మునిస్వామి, ఎసేపు, ఆటో డ్రైవర్లు ఖలీల్, నాయుడు, ఆశ వర్కర్లు నాగేశ్వరమ్మ, గ్రామ పంచాయతీ కార్మికులు మహేంద్ర, వీరన్న నాయుడు, రాజు, మధ్యాహ్న భోజన కార్మికులు రేణుక పాల్గొన్నారు.



కొల్లాపూర్‌లో..



టోల్ ట్యాక్స్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి పాదిల రామయ్య



కందనూలు: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1 నుంచి అమలు చేయాలనుకున్న టోల్ ట్యాక్స్ ధరలపై నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని పబ్లిక్, ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాదిల రామయ్య ప్రకటనలో డిమాండ్ చేశారు. గురువారం జిల్లాకేంద్రంలోని శ్రీపురం చౌరస్తాలో రవాణారంగ కార్మికులతో కలిసి నిరసనవ్యక్తం చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే పెట్రోల్, డీజిల్‌పై పెంచిన చార్జీల బారంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే టోల్ చార్జీలు ప్రజలకు పెనుబారంగా మారాయన్నారు. 2014 ఏడాదిలో మొత్తం తెలంగాణలో 600 కోట్ల మేరటోల్ వసూల్ చేశారన్నారు. ప్రతి సంవత్సరం పెంచుకుంటూ పోతూ 2023లో 1824కోట్లు వసూలు చేశారని ఆయన అన్నారు. టోల్ చార్జిల్లా పెం పుతో నిత్యవసర వస్తువుల సరుకులు కూరగాయలు ధరలు పెరిగి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడతారన్నారు. మరొకవైపు 2019 మోటార్ వాహనాల చట్టాన్ని తీసుకువచ్చి రవాణా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపకుండా టోల్ ట్యాక్సీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు కురుమూర్తి, శివయ్య, శేషు, శివ, శేఖర్, మహేష్‌బాబు, రాముడు పాల్గొన్నారు.

బాలు మేస్త్రికి సంతాపం



నారాయణపేట టౌన్: జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట ప్రాంతంలో మంగళవారం రాత్రి బొలెరో వాహనం ఢీకొట్టడంతో బాలు మేస్త్రి (35) మృతి చెందిన సం ఘటన చోటుచేసుకుంది. ఆయన మృతదేహానికి సీఐటీయూ జిల్లా నాయకులు జి. వెంకటరా మరెడ్డి, బలరాం సంతాపం తెలిపారు. మృతుడికి భార్య లావణ్య ఇద్దరూ పిల్లలు ఉన్నట్లు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. చనిపోయిన బాలు మేస్త్రి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.